ప్రజాజ్యోతి
వరంగల్
ములుగు,మహబూబాబాద్, జనగామ,
జయశంకర్ భూపాలపల్లి,
వరంగల్, హన్మకొండ
సోమవారం 8-09-2025
పేజీలు : 08

## మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాలను

# ఆకస్మికంగా తనిఖీచేసిన ఎమ్మెల్యే



గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్07: భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలం గాంధీనగర్ మహాత్మా జ్యోతిభాపూలే పాఠశాల(బాలికలు)ను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎమ్మెల్యే విద్యార్థుల తరగతి గదుల్లో తిరుగుతూ విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. కాంపౌండ్ గోడ, సీసీ కెమెరాలు, గ్రౌండ్ లెవలింగ్, బెంచీలు, డైనింగ్ హాల్ తదితర సమస్యలను విద్యార్థులు ఎమ్మెల్యేకు వివరించారు.సమస్యలన్నీ విన్న ఎమ్మెల్యే అట్టి అన్ని పనులను సకాలంలో పూర్తి చేసేలా చూస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో అన్ని వసతి గృహాల్లో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు భోజనాన్ని అందించేందుకు కృషి చేస్తుందని తెలిపారు.

మిగతా 4లో...





# ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు రాగిజావ

## అమలుకు ప్రభుత్వం నిర్ణయం

వరంగల్, ప్రజాజ్యోతి : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఆరోగ్య భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం మరో నిర్ణయం తీసుకుంది. పోషకాహార లోపంతో విద్యార్థులు ఇబ్బందులుపడుతున్న నేపథ్యంలో వారికి రాగిజావను అందించనుంది. ఇందుకోసం ఇప్పటికే సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్‌తో అంగీకారం కుదిరింది. 60 శాతం ట్రస్ట్, 40 శాతం ప్రభుత్వ నిధులతో ఈ పథకాన్ని అమలు చేయనున్నారు. విద్యార్థుల్లో చాలామంది పోషకాహార లోపంతో బాధపడుతున్నట్లు వైద్య, ఆరోగ్యశాఖ నివేదికలు చెబుతున్నాయి.

మిగతా 8లో...










## బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన బి ఆర్ ఎస్ జిల్లా నాయకుడు శ్రీనివాస్ రెడ్డి





**రాయపర్తి సెప్టెంబర్ 7 ప్రజా జ్యోతి:**మండలంలోని వివిధ గ్రామాలలో వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతూ చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న పలువురి కుటుంబాలను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత శ్రీనివాస్ రెడ్డి ఆదివారం పరామర్శక్తి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆదివారంవరంగల్ జిల్లా రాయపర్తి మండలం రాయపర్తి, మైలారం, పెరికేడ్, జయరాం తండా, సన్నూర్, బురాన్ పల్లి గ్రామలలో పలు బాధిత కుటుంబలను పరామర్శించి, ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేసినఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గణనాధుని మండపానికి 3016/-రూ" విరాళం అందించిన కడ్దూరి రత్నాకర్ రెడ్డి.

**రాయపర్తి సెప్టెంబర్ 7 ప్రజా జ్యోతి:**మండల కేంద్రంలోని గణేష్ మండపానికి టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కడ్దూరి రత్నాకర్ రెడ్డి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మాజీ మంత్రిఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు గణపతి నవరాత్రి ఉత్సవాల నిమజ్జన సందర్భంగా జిల్లా నాయకులు కడ్దూరి రత్నాకర్ రెడ్డి,రాయపర్తి మండల కేంద్రంలో స్థానిక నాయకులు, యూత్ అసోసియేషన్ సభ్యుల వినతి మేరకు ఆదివారం రాయపర్తి చందువాడలో శ్రీ కృష్ణ యువసేన మండపానికి 3016/- రూవిరాళం అందించినారు.రాయపర్తి టౌన్ యూత్ అధ్యక్షులు, యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి, మండల సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి చందు సతీష్ యాదవ్ మండలపార్టీ నాయకులు కందుకూరి కృష్ణమూర్తిఈ కార్యక్రమంలో.శ్రీ కృష్ణ యువసేన కమిటీ సభ్యులు మంచాల సుమన్, చందు వెంకటేష్, ఉడుత నాగరాజు, చందు సిద్దు, చందు రాకేష్, మెండే రాకేష్ తదితరులు ముఖ్యులు పాల్గొన్నారు.



## పుట్టిన రోజు వేడుక లో పాల్గొనిచిన్నారిని ఆశీర్వదించిన

### బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మోతె కర్ణాకర్ రెడ్డి

**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్07:**గణపురం మండల కేంద్రానికి చెందిన బొట్లపాటి నాగేశ్వర్ రావు తిరుపతి అమ్మ వారి యొక్క మనువ రాలు ఆద్య మొదటి జన్మదిన వేడుకలో పాల్గొని ఆశీర్వదించారు వారి వెంట మాజి సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచందర్ రెడ్డి జిల్లా సీనియర్ నాయకులు కసిరెడ్డి వెంకట రమణ రెడ్డి శ్రీనివాసరెడ్డి టీచర్ నర్సయ్య టీచర్ ఉషారమేష్ జిల్లా యూత్ నాయకుడు గాజర్ల చింటూ గౌడ్ వాజిద్ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.




## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులకే మెజార్టీ విజయం సాధింపజేయాలని పిలుపు



**తరిగొప్పుల సెప్టెంబర్ 7 ప్రజాజ్యోతి :**
ఈరోజు భారతీయ జనతా పార్టీ తరిగొప్పుల మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటికి బిజెపి ప్రచారం లో భాగంగా ఈరోజు తరిగొప్పుల అంక్షాపూర్ లో ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి మండల్ సంయోజక్ దండ్యాల బిక్షపతి రెడ్డి గారు మరియు మండల అధ్యక్షులు మాట్లాడుతూ నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు ప్రజలకు వివరిస్తూ దేశం మరింత అభివృద్ధి పదంలో నడవాలంటే నరేంద్ర మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వంతోటే సాధ్యమన్నారు, కాబట్టి రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో బిజెపి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఎడెల్లి రామ్ నర్సింహారెడ్డి ,మండల ఉపాధ్యక్షులు తలకొక్కుల శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు జీల సతీష్ యాదవ్, యువ మోర్చా నాయకులు రాజు యాదవ్, సంపత్ యాదవ్, అనిల్ నాయక్ ,నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.


## గ్రామస్థాయి బూత్ కార్యకర్తలే పార్టీకి వెన్నుముక




**ప్రజా జ్యోతి న్యూస్ //నర్మెట్టః**
భారతీయ జనతా పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు సౌద రమేష్ సూచన మేరకు ప్రవాస్ సంపర్క యోజన పల్లె పల్లెకు బిజెపి గడప గడపకు బిజెపి కార్యకర్త కార్యక్రమం లో భాగంగా ఈరోజు నర్మేట మండల అధ్యక్షులు ధరవత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో నర్మెట్ట మరియు గండి రామరం, గ్రామంలో ఇంటింటిగా తిరిగి శ్రీ నరేంద్ర మోడీ గారి సంక్షేమ పథకాలతో ముదిరించిన కడపత్రాలను పంపిణీ చేసి అనంతరం కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంయోజక్ కొయ్యడ నవీన్ గౌడ్ హాజరయ్యారు అనంతరం వారు మాట్లాడుతూ.. భారతీయ జనతా పార్టీ దేశంలో అతిపెద్ద పార్టీ అని అన్నారు. గ్రామస్థాయిలో భూత్ స్థాయి కార్యకర్తలు వాటికి వెన్నుముక లాంటివారని రానున్న రోజుల్లో పార్టీ బలోపితం కోసం కృషి చేసి స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిలను నియమించి గెలుపే లక్ష్యంగా పనిచేసి నరేంద్ర మోడీ గారి సంక్షేమ పథకాలను వివరించాలని అన్నారు.గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా కరోణ సమయం నుండి ఇప్పటివరకు ఉచిత రేషన్ బియ్యం అందిస్తుంది బిజెపి ప్రభుత్వం అని అన్నారు. గ్రామపంచాయతీలకు 100% నిధులు మంజూరు చేసేది నరేంద్ర మోడీ గారి ప్రభుత్వమే అని అన్నారు. ఆవాస్ యోజన ద్వారా ఇండ్లను మంజూరు చేయడం గ్రామీణ సడక్ యోజన ద్వారా రోడ్ల నుండి నియమించడం స్వచ్ఛభారత్ ద్వారా మరుగుదొడ్లను కట్టించడం రైతులకు ఏడాదికి రెండువేల చొప్పున 6000 రూపాయలు రైతు అకౌంట్లో వేయడం.ఇలా అనేక సంక్షేమ పథకాలు ఇస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్ లో ఆరు గ్యారెంటీలు 420 హామీలతో గద్దె ఎక్కిన కాంగ్రెస్ ప్రభుత్వంఅరచేతిలో ఆకాశాన్ని చూపెట్టి తెలంగాణ ప్రజల్ని మభ్యపెట్టి అందలమెక్కిన ఓ కాంగ్రెస్ జూట ప్రభుత్వమా అటు ఇటు అనుకుంటు రోజుకో ముచ్చట చెప్పుకుంట ఆరు గ్యారంటీలను అటకు ఎక్కించిన సంగతి తెలంగాణ మర్చిపోయేదేలాచదువుకునే విద్యార్థినులకు స్కూటీలు ప్రతీ మహిళకి 2500 పింఛను ఇంకా అమలు కానీ గ్యారెంటీలు ఎన్నో అమలు కానీ హామీలు వందల సంఖ్యల్లోత్వరితగతిన తక్షణం ఆరు గ్యారంటీలు 420 హామీలు అమలు చేయకపోతే బీజేపీ పార్టీ తరుపున పెద్దఎత్తున ఉద్యమిస్తామని తెలియజేస్తున్నాం.ఈ కార్యక్రమంలో స్థానిక ఎన్నికల మండల ఇన్చార్జ్ ఇంకోగారి శశిధర్ రెడ్డి, బిక్షపతి, మాజీ మండల అధ్యక్షులు రంగు మురళి, బిజెపి నర్మేట మండల ఉపాధ్యక్షులు మెతుకు సిద్ధుల, కొన్నె రాజు, కోర్ర నరేష్ ,బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు చెవుల రాజు, జంగిటి నాగేశ్వర్, మండల గిరిజన మోర్చా అధ్యక్షులు కోర్ర సాయినాథ్, మండల కార్యదర్శి శేఖర్,సీనియర్ నాయకులు పాతూరి నారాయణరెడ్డి సుధాకర్ కొమురయ్య,కుమార్ , మరియు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి ఆర్చిని ప్రారంభించిన ఎమ్మెల్యే





**ప్రజాజ్యోతి రేగొండ సెప్టెంబర్ 7:**
జయశంకర్ భూపాలపల్లి రేగొండ మండల కేంద్రంలో చిట్యాలకు వెళ్లే రోడ్డులో రూ.10 లక్షలతో నూతనంగా నిర్మించిన కొడవటంచ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆర్చి(స్వాగత తోరణం) ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి కట్టుబడి ఉందని,భక్తుల సౌకర్యార్థం కొడవటంచ ఆలయంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.భక్తుల సహకారంతో ఆలయాన్ని మరింత వైభవంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కొడవటంచ ఆలయ చైర్మన్,ఈవో,భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్,ఉమ్మడి రేగొండ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు,కాంగ్రెస్ ముఖ్య నేతలు, కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో చికిత్స పొందుతున్న పలువుర్ని పరామర్శించిన

## ఎమ్మెల్యే గండ్ర సత్తన్న



**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్07:**
అపోలో రీచ్ ఎన్ ఎస్ ఆర్ హాస్పిటల్, దామెర క్రాస్ రోడ్డు లో గణపురం మండలానికి చెందిన పలువురు చికిత్స పొందుతున్న బాధితులు ముల్కనూరి పృథ్వి (గణపురం )శెట్టి మధుకర్ (కుందూరుపల్లి ) చికిత్స పొందుతున్న రోగులను ఆదివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పరామర్శించారు. ఎమ్మెల్యే బాధితుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకొని, వారికి మెరుగైన వైద్యసేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రోగులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, అవసరమైన సహాయం అందిస్తామని ఎమ్మెల్యే జీఎస్సార్ భరోసా ఇచ్చారు.

# చంద్రగ్రహణం సందర్భంగా కోటగుళ్లు ఆలయానికి ద్వారా బంధనం





**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్07:**
రాహు గ్రస్త చంద్రగ్రహణం సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు కోటగుళ్ళు ఆలయాన్ని ద్వారా బంధనం చేశారు. ఉదయం పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం వేద పండితులు సూచనలతో ఆదివారం కుంభరాశిలో పూర్వాభాద్ర నక్షత్రం రాహుగ్రస్త చంద్రగ్రహణం సందర్భంగా ఆలయం మూసివేశారు. గ్రహణ సమయం రాత్రి 9:57 కు ప్రారంభమై మధ్యకాలం రాత్రి 11:32 మోక్షకాలం రాత్రి 1: 27 మొత్తం పుణ్యకాలం 3 10 కాగా తెల్లవారితే సోమవారం పూర్తి సంప్రోక్షణ అనంతరం తిరిగి ఆలయాన్ని తెరవడం జరుగుతుందని యధావిధిగా పూజా కార్యక్రమాలు కొనసాగుతాయని ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు తెలిపారు.

# గణపురం మండలంలో ప్రశాంతంగా ముగిసిన గణేష్ నిమజ్జనం



**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్07:**
గణపురం మండల కేంద్రం లో గణపసముద్రం వద్ద ఏర్పాటు చేసిన గణేష్ నిమజ్జన ప్రాంతంలో నిమజ్జనం సందర్భంగా గణపురం మండలంలోని వివిధ గ్రామాలలో నుండి గణేష్ విగ్రహాలు గణపసముద్రానికి వస్తూన్నప్పుడు ఎస్ఐ రేఖ అశోక్ యాదవ్ పరిశీలించారు.గణేష్ నిమజ్జనాన్ని ప్రశాంతంగా ఎటువంటి అవంచానియా సంఘటనలు జరగకుండా రాత్రి పగలు బందోబస్త్ ఏర్పాటు చేసి 78 గణేష్ విగ్రహాలు నిమజ్జనం చేశారు. నిమజ్జనం లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చేసిన ఎస్ఐ రేఖ అశోక్ యాదవ్ కు గణపురం మండల నాయకులు ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.


# విహెచ్ పిఎస్ ఆధ్వర్యంలో నేటి కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయండి

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**
పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాలమేరకు ఎంఎస్పీ ములుగు జిల్లా కార్యదర్శి వెంకటాపూర్ మండల ఇంచార్జి కాడపాక శ్యామ్ మాదిగ ఆధ్వర్యంలో వృద్ధులు వితంతుల వికలాంగుల సమావేశం వెంకటాపూర్ మండలం నర్సాపూర్,నారాయణగిరి పల్లి గ్రామాలలో జరిగింది. ఈనెల 8న కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం విజయవంతం చేయడం కోసం(విహెచ్ పిఎస్) వికలాంగులువితంతువులు,వృద్ధులతో సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విహెచ్ పిఎస్ రాష్ట్ర నాయకుడు మంచోజు చంద్రమౌళి మహాజన సోషలిస్ట్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లేపల్లి రమేష్ మాదిగ హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మెని ఫెస్టోలో వృద్ధులకు వితంతువులు,వికలాంగులకు పెన్షన్ రెట్టింపు చేస్తామని మాట ఇవ్వడం జరిగిందని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న వృద్ధుల,వితంతుల, వికలాంగుల పెన్షన్ పెంపు విషయంలో జాప్యం చేయడం ఏమాత్రంసరికాదని,కాలయాపనతో పరిపాలన కొనసాగుతుంది. చేయూత పెన్షన్ దారులు వారి ఆగ్రహావేశాలతో రోడ్డు పై రాకముందేవృద్ధులకురూ.4వేలు ,వితంతులకురూ 4వేలు,వికలాంగులకు రూ.6 వేలు చెల్లించాలని డిమాండ్



చేశారు.20 నెలల బకాయిలను కూడా వెంటనే మంజూరు చేసి వృద్ధుల వితంతువుల వికలాంగుల అభిమానం చూరగొనాలని కోరారు.లేని పక్షంలో విహెచ్ పిఎస్ ఆధ్వర్యంలో ఈనెల 8న చలో ములుగు జిల్లా కలెక్టరేట్ ముట్టడికి(మహాధర్నా) పెద్దఎత్తునవృద్ధులు,వితంతువులు,వికలాంగులను సమీకరించి పోరాటం చేసి పెన్షన్లు సాధిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ గ్రామ వికలాంగులు, వృద్ధులు, వితంతువులు ఎలగొండ విజయ,గుర్రం లక్ష్మి,జూకోటి గట్టమ్మ, చెంచు మల్లమ్మ,నర్సయ్య, ఎరుకల నర్సయ్య,బొల్లం కనకమ్మ,వక్కల రాజయ్య, జూకంటి భద్రమ్మ,సారమ్మ, సమ్మక్క,నారాయణగిరిపల్లి గ్రామ వికలాంగులు, వృద్ధులు,వితంతువులు మట్ల సంజీవ రెడ్డి,మార్త చంద్రమౌళి,అన్న లక్ష్మీ నారాయణ,అన్న ప్రమీల, వార్త లక్ష్మి,పడిదల సుశీల, అన్న ఓదెమ్మ,కొంరమ్మ పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన తోటి స్నేహితులు



**లింగాలఘనపూర్, సెప్టెంబర్,7( ప్రజాజ్యోతి):**
లింగాలఘూపూర్ మండలం చీటూరు గ్రామం నిరు పేద కుటుంబానికి చెందిన నోముల మల్లెన్ ఇటీవల గుండెపోటుతో మరణించారు. అతనికి భార్య, కూతురు, కొడుకు ఉన్నారు. తనతో కోడూరు గ్రామంలో చదువుకున్న 2006- 07 బ్యాచ్ తోటి విద్యార్థిని విద్యార్థులు అందరూ కలిసి రూ.55వేలు కూతురు పేరు మీద పోస్ట్ అకౌంట్లో డిపాజిట్ చేసి వారి కుటుంబానికి పోస్ట్ ఆఫీస్ డిపాజిట్ బుక్కులను అందజేశారు. ఈకార్యక్రమంలో నాగరాజు, షాగంటి పరశురాములు, రాజు, అశోక్, అరుణ్, న హెష్ తదితరులు పాల్గొన్నారు.

# రాగన్న గూడెం గ్రామంలో మహిళలకు, యువకులకు

## 2 డీజే బాక్స్ ల సెట్లు పంపిణీ

## బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి సెప్టెంబర్ 7 ప్రజా జ్యోతి:**
మండలంలోని రాగన్న గూడెం గ్రామంలో ఆదివారం మహిళలకు ,యువకులకు డీజే డీజే సేట్లను పంపిణీ చేసినట్లుటిఆర్ఎస్ జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూరాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆదివారం రాగన్నగూడెం గ్రామంలో మహిళలకు, యూత్ కమిటీ లకు రెండు డిజె సెట్లన్ పంపిణి చేసిన ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.వరంగల్ జిల్లా రాయపర్తి మండలం రాగన్నగూడెం గ్రామంలో స్థానిక మహిళా సంఘము, యూత్ కమిటీ నాయకుల వినతి మేరకు మహిళా సంఘము సభ్యులు మరియు యూత్ కమిటీ లకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండు డీజే సెట్లను పంపిణీ చేసినఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ డీజే సెట్ లను ఆదివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి, వారికీ అందించిన రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,ఫౌండేషన్ ప్రతినిధిలు గజావెల్లి ప్రసాద్, కోలా సంపత్ మండల పార్టీ నాయకులు గబ్బేట యాకయ్య, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, పోగులకొండ వేణు, ఉబ్బని సింహాద్రి స్థానిక నాయకులు అయిన మాజీ ఎంపీటీసీ కంది ప్రభాకర్, గ్రామ పార్టీ అధ్యక్షులు సరికొండ రాజి రెడ్డి, ముఖ్య నాయకులు సరికొండ యకూబ్ రెడ్డి, కోలా యాకయ్య, సుధం కిషన్, రెంటల రాజు రెడ్డి, మధుకర్ రెడ్డి, బలగని బిక్షపతి యూత్ నాయకులు, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాలను ఆకస్మికంగా తనిఖీచేసిన

## భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు







గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్07: భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలం గాంధీనగర్ మహాత్మా జ్యోతిభాపూలే పాఠశాల(బాలికలు)ను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎమ్మెల్యే విద్యార్థుల తరగతి గదుల్లో తిరుగుతూ విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. కాంపౌండ్ గోడ, సీసీ కెమెరాలు, గ్రౌండ్ లెవలింగ్, బెంచీలు, డైనింగ్ హాల్ తదితర సమస్యలను విద్యార్థులు ఎమ్మెల్యేకు వివరించారు. సమస్యలన్నీ విన్న ఎమ్మెల్యే అట్టి అన్ని పనులను సకాలంలో పూర్తి చేసేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో అన్ని వసతి గృహాల్లో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు భోజనాన్ని అందించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. అందులో భాగంగానే విద్యార్థులకు మెస్ చార్జీలతో పాటు కాస్మోటిక్ ఛార్జీలను కూడా పెంచినట్లు ఎమ్మెల్యే గుర్తుచేశారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి ఉపయోగపడేవిధంగాఉండాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట గణపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేపాక రాజేందర్ భూపాలపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంపటి భువన సుందర్ కాల్వ రామ్ రెడ్డి చోటేమియా తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు సమస్యపై సిపిఎం తలపెట్టిన పాదయాత్ర విజయవంతం

**- మండలంలో రెండు రోజులుగా సాగిన పాదయాత్ర - రోడ్డు నిర్మాణానికి 100 కోట్ల కేటాయించాలని డిమాండ్ - ముగింపు సభలో ప్రభుత్వాలపై ఘాటు వ్యాఖ్యలు**







వెంకటాపురం,సెప్టెంబర్ 07 (ప్రజాజ్యోతి) : ఆపరేషన్ కగార్ పేరుతో కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టడమే కాకుండా హెలికాప్టర్లు,35 వేల మంది సైన్యంతో గిరిజనులను ఇబ్బందులకు గురిచేసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏజెన్సీలోని గిరిజనుల రవాణా సౌకర్యం కోసం 100 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి రూ.100 కోట్లు కేటాయించకపోవడం సిగ్గుచేటని మాజీ ఎమ్మెల్యే, సిపిఐ(ఎం)రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి ఎద్దేవా చేశారు. ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో యాకన్న గూడెం నుండి వెంకటాపురం వరకు అధ్వానంగా ఉన్న రోడ్డు నిర్మాణానికి రూ.100 కోట్లు కేటాయించాలని సిపిఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర ఆదివారం మండల కేంద్రానికి చేరుకుంది. ఈ పాదయాత్ర యాకన్నగూడెం నుండి 32 కిలోమీటర్లు సాగింది. పాదయాత్రలో వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు. పాదయాత్ర ముగింపు సభ మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో గ్యానం వాసు అధ్యక్షతన జరిగింది. సభలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పాల్గొని మాట్లాడారు. ఇసుక దోపిడీపై ఉన్న ఆసక్తి గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనపై ప్రభుత్వానికి లేదన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,ములుగు జిల్లాల నుండి ప్రతినిత్యం 50,60 టన్నుల బరువుతో వందలాది రారీలు రవాణా చేస్తున్నాయని అన్నారు. అధిక బరువు వల్ల భద్రాచలం నుండి వెంకటాపురం వరకు 100 కిలోమీటర్ల మేర రహదారి అధ్వానంగా తయారయిందని అన్నారు. రహదారి పొడుగునా పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ద్విచక్ర వాహనదారులు,ఆటోవాలాలు ప్రమాదాలకు గురైన సంఘటనలు ఉన్నాయని గుర్తు చేశారు. ఏజెన్సీలోని ఇసుక రవాణా ద్వారా ప్రభుత్వానికి ప్రతిరోజు కోటికి పైగానే ఆదాయం సమకూర్తుందన్నారు. ఇంత ఆదాయం వస్తున్న ఛత్తీస్గఢ్ సరిహద్దు రాష్ట్రంలో ఉన్న జిల్లాకు రోడ్డు మరమ్మత్తుల కోసం నిధులు కేటాయించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. భద్రాద్రి అభివృద్ధి బీఆర్ఎస్ తో కాదని బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలుపొందిన భద్రాద్రి ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని ఏజెన్సీ ప్రజలకు చేసింది ఏంటని అన్నారు. భద్రాద్రి జిల్లా ప్రాంతంలో ఉన్న 65 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి భద్రాద్రి జిల్లా సిపిఎం నాయకత్వం ఉద్యమాలు చేస్తుందన్నారు. ములుగు జిల్లాలో ఉన్న 32 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి 100 కోట్లు కేటాయించాలని సిపిఎం ఆధ్వర్యంలో పాదయాత్రలు చేస్తుందన్నారు. ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాడేది ఎర్రజెండాఅని గుర్తు చేశారు. ఎర్ర జెండాకు పదవులు ముఖ్యం కాదని ప్రజా సమస్యలే ప్రత్యేక ఏజెండాఅని తెలిపారు. రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించాలని పోరాటాలు చేస్తూ ఉంటే స్థానిక ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు,ఎంపీ బలరాం నాయక్,ఇన్చార్జ్ మంత్రి సీతక్కలు ఏం చేస్తున్నారని అన్నారు. సిపిఎం పార్టీ గొంతెమ్మ కోరిక అడగడం లేదని ప్రజల అవసరాల కోసం వంద కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి రూ.100 కోట్లు ఇవ్వమని పోరాడుతుందని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో సిపిఐ(ఎం)ఆధ్వర్యంలో జరుగుతున్న పోరాటాన్ని రోడ్ల భవనాలశాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. సిపిఐ(ఎం)రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చేస్తున్న పోరాటానికి వెంకటాపురం గ్రామ ప్రజల నుండి మంచి స్పందన లభించింది అన్నారు. రోడ్ల అధ్వానానికి నిరసనగా సిపిఐ(ఎం)పార్టీ ఆధ్వర్యంలో గత నెలలో వెంకటాపురం బందుకు పిలుపునిస్తే వెంకటాపురం వ్యాపారస్తులు స్వచ్ఛందంగా ఎన్నడూ లేని విధంగా ఉదయం నుండి సాయంత్రం వరకు దుకాణాలను మూసివేసి సిపిఎం చేస్తున్న పోరాటానికి మద్దతుగా నిలిచారని గుర్తు చేశారు. రాజకీయాలకు అతీతంగా సిపిఐ(ఎం ) ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రలో వందలాది మంది సిపిఐ(ఎం) నాయకత్వంతో పాటు పాల్గొన్నారు వారికి ప్రత్యేక ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కార్యదర్శి బి రెడ్డి సాంబశివ,సిపిఐ ఎం మండల కార్యదర్శి గ్యానం వాసు,జిల్లా కమిటీ సభ్యులు కుమ్మరి శ్రీను,వంకా రాములు,చారి,జజ్జరి దామోదర్,సాధనపల్లిదేవమణి,పరిశిక రాంబాబు,మాణిక్యం,తోట నాగేశ్వరావు,శ్రీను,భారీ ఎత్తున సిపిఐఎం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి సేవలను వినియోగించుకోవాలి



దేవరుప్పుల సెప్టెంబర్ 07, (ప్రజాజ్యోతి):-దేవరుప్పుల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని పెద్దమడూరు గ్రామానికి చెందిన గనుపాక కావ్య ఆదివారం పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. ఈ సందర్భంగా డాక్టర్ మెడకల్ ఆఫీసర్ రవితేజ, సిబ్బంది మాట్లాడుతూ.. ప్రైవేట్ హాస్పిటల్ లో డెలివరీ చేయాలంటే కనీసం రూ.50 వేలు ఖర్చవుతుంది కానీ గవర్నమెంట్ హాస్పిటల్ లో ఒక్క రూపాయి కూడా ఖర్చు లేకుండా ఎంతో నైపుణ్యం గల డాక్టర్స్ %డ% సిబ్బంది సేవలను ప్రజలను వినియోగించుకోవాలన్నారు. ఆసుపత్రిలో పూర్తి మౌలిక సదుపాయాలు లేకపోయినా డెలివరీ చేయడం సంతోషం అని అన్నారు. డెలివరీ చేసిన వారిలో డాక్టర్ వెంకటలక్ష్మి, సింగరాజుపల్లి ఏఎన్ఎం సృజన సిస్టర్, స్టాఫ్ నర్స్ హేమలత, ఆశా వర్కర్ సరిత, 108 ఈఎంటి కళ్యాణి, అటెండర్ కవిత, తదితరులున్నారు. దేవరుప్పుల ఆసుపత్రిలో అధునాతన సదుపాయాలను కల్పించాలని కోరారు.

# సిపిఎం సీనియర్ నాయకులు ఎండి దస్తగిరి వారి కుటుంబ సభ్యులను ఓదార్చిన సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి



జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 07 (ప్రజాజ్యోతి) : జనగామ పట్టణ కేంద్రానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ ఎండి దస్తగిరి చెల్లె ఎండి షమీం సుల్తానా (65) అనారోగ్యంతో హనుమకొండలోని ఓ ప్రైవేటు హాస్పిటల్ లో చికిత్స పొందుతూ శనివారం రాత్రి మరణించగా, అంబేద్కర్ నగర్ లోని ఆర్టిఓ ఆఫీసు వద్ద గల వారి ఇంట్లో షమీం సుల్తానా పార్థివ దేహాన్ని సిపిఎం జిల్లా కమిటీ కార్యదర్శి మోకు కనకారెడ్డి సందర్శించి ఎండి దస్తగిర్, వారి మేన అల్లుళ్ళు, అన్నదమ్ములను, అక్కచెల్లెళ్లను పరామర్శించి ఓదార్చడం జరిగింది. ఈసందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ ఎండి దస్తగిరి సిపిఎం ఉద్యమాలకు చిన్నతనంలో ఆకర్షితుడై నాటి నుండి వారి కుటుంబ సభ్యులందరూ అన్నదమ్ములు, అక్క చెల్లెలు సిపిఎం పార్టీకి వెన్నుదన్నుగా ఉన్నారని తెలిపారు. వారి పెద్ద అన్న ఎండి గౌస్ కాకతీయ రైలు ప్రమాదంలో ప్రయాణికులను కాపాడి తన ప్రాణ త్యాగం చేశాడని గుర్తు చేశారు. ఆయన కుమారుడు ఎండి అజారుద్దీన్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యునిగా కొనసాగుతున్నాడని తెలిపారు. షమీముకు ఈసందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ పక్షాన జోహార్లు అర్పిస్తున్నామని అన్నారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొట్ల శేఖర్, కమిటీ సభ్యులు బూడిద గోపి, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు విజేందర్, జనగామ పట్టణ దళిత సంఘం నాయకులు మల్లిగారి రాజు వారి కుటుంబ సభ్యులు ఎండి అబ్దుల్లా, ఖదీర్, అన్వర్, రఫిక్ వారి కుమారులు ఎండి కమాల్, వసీం, అక్బర్, తదితరులు పాల్గొన్నారు.

# అలంకానిపేటలో ప్రథమ చికిత్సలయాన్ని ప్రారంభించిన రావుల హరీష్ రెడ్డి



నెక్కొండ సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి): నెక్కొండ మండలం అలంకానిపేట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రథమ చికిత్సలయాన్ని నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి ప్రారంభించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఈ కేంద్రం పని చేస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, ఉపాధ్యక్షులు పోలిశెట్టి భాను, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదునూరి సాయి కృష్ణ, నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సముద్రాల కనకయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఈదంపాక ప్రకాశం, ఈదునూరి దిలీప్, పోలిశెట్టి ప్రతాప్, ఎర్ర కిష్టయ్య, కొమ్ము దయాకర్, ఈదంపాక అన్వేష్, కొమ్ము కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ మాల మహానాడు మంథని నియోజకవర్గం ఇంచార్జ్ గా కందుగుల రాజన్న నియామకం

**మహాముత్తారం,సెప్టెంబర్ 7. ప్రజాజ్యోతిః** జాతీయ మాల మహానాడు జాతీయ అధ్యక్షులు అద్దంకి దయాకర్ గారి ఆదేశాల మేరకు కాటారం మండలం చెందిన కందుగుల రాజన్న ను తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ నియోజకవర్గం ఇంచార్జ్ గా ప్రకటించారు. నూతనంగా నియమితులైన నియోజకవర్గం ఇంచార్జ్ కందుగుల రాజన్న నియోజకవర్గం కేంద్రం డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ మాల మహానాడు కమ్యూనిటీ హాల్ యందు రాష్ట్ర ఉపాధ్యక్షులు నూకల బాణయ్య చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు.నూతనంగా నియోజకవర్గం ఇంచార్జ్ గా నియామకమైన కందుగుల రాజన్న



మాట్లాడుతూ ఈ నెల 8వ తేదీన నిర్వహించే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల ముట్టడిని విజయవంతం చేయాలనీ సూచించారు త్వరలో జాతీయ మాల మహానాడు నియోజకవర్గం డివిజన్, మండల ఏర్పాటు చేయాలనీ ఆదేశించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నాయకులు అప్పాల పోచమల్లయ్య,టీం అధ్యక్షులు నూకల శంకర్, మండల అధ్యక్షులు జంజర్ల రాజు, ఎరుకల ప్రవీణ్, బండి రాజయ్య, కొవ్వూరి రాజలింగు, కొవ్వూరి వేణు ప్రసాద్, ,పసుల పోచయ్య,బొడ్డేల్లా రవి,ఆర్ల జ్ఞాని, డికొండ లక్ష్మణ్, ఆర్ల సందీప్ మరియు నాయకులు పాల్గొన్నారు.

# ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్

**వర్ధన్నపే : సెప్టెంబర్ 8(ప్రజా జ్యోతి):** వర్ధన్నపేట నియోజకవర్గంలోని ఇల్లంద గ్రామంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ పాల్గొన్నారు. మండల అధ్యక్షులు కొండేటి అనిత సత్యం ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ, ప్రజలు ఇప్పుడు బిజెపి వైపు చూస్తున్నారని, ఎందుకంటే బిజెపి దేశం కోసం, ధర్మం కోసం నిలబడే ఏకైక పార్టీ అని అన్నారు.ఆయన తన ప్రసంగంలో కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తూ, ప్రతి ఒక్కరూ బూత్ స్థాయి నుండి ఇంటింటికి వెళ్లి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి సుపరిపాలన గురించి వివరించాలని కోరారు. "కార్యకర్తలే పార్టీకి అండదండ. మీరే మాకు ధైర్యం, మీరు లేనిదే మేము లేము," అని శ్రీధర్ ఉద్వేగంగా ప్రసంగించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైందని, ఈ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని ఆయన విమర్శించారు. టిఆర్ఎస్ పాలన చూసి ప్రజలు విసుగెత్తిపోయారని, కాంగ్రెస్ గురించి చెప్పనవసరం లేదని అన్నారు. ప్రస్తుతం ఎన్నికలు జరిగినా విజయం బిజెపిదేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి విజయం సాధిస్తుందని, అందుకోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ ఎంపీటీసీ,



జడ్పీటీసీ సీట్లను గెలుచుకోవడానికి అనుసరించాల్సిన వ్యూహాలపై ఈ సమావేశంలో చర్చించారు. అలాగే, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తెలంగాణ గ్రామాల అభివృద్ధికి ఎలా కృషి చేస్తుందో ప్రజలకు వివరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మండల అధ్యక్షురాలు కొండేటి అనితతో పాటు జలగం రంజిత్ రావు, జిల్లా ఉపాధ్యక్షుడు కొండేటి సత్యం, రాయపురం కుమారస్వామి, పెద్దూరి రాజు, నాంపల్లి యాకయ్య మరియు పలువురు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# భీమారంలో ఓబీసీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




**హసన్ పర్తి, సెప్టెంబర్-07(ప్రజాజ్యోతి):** హసన్ పర్తి మండలం భీమారంలోని ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహంలో ఆదివారం ఆర్గనైజేషన్ ఫర్ బ్యాక్వర్డ్ క్లాసెస్ (ఓబీసీ) ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కుడా మాజీ చైర్మన్, ఓబీసీ రాష్ట్ర అధ్యక్షుడు సుందర్ రాజ్ యాదవ్ ప్రారంభించారు.ఈ శిబిరంలో 130 మంది విద్యార్థినులకు ఉచితంగా గైనకాలజీ, థైరాయిడ్, దంత, జనరల్ టెస్టులు నిర్వహించి, అవసరమైన మందులను పంపిణీ చేశారు. వైద్య సేవలను డాక్టర్ మేఘన, డాక్టర్ ఆశాదేవి, డాక్టర్ మోహన్ కృష్ణ, డాక్టర్ శృతిక, డాక్టర్ లక్ష్మీ ప్రసాద్, డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ హరీష్ యాదవ్, డాక్టర్ శంతన్ గుజ్జుల, డాక్టర్ సౌమ్య గుజ్జులలతో కూడిన బృందం అందించింది.ఈ సందర్భంగా సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ, బీసీ హాస్టల్లో ఉంటూ చదువుకుంటున్న నిరుపేద విద్యార్థినులకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను ఉచితంగా అందించడం ఓబీసీ లక్ష్యమని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 70 ఏళ్లు గడిచినా బీసీ వర్గాల ప్రజలు ఇంకా వెనుకబడి ఉన్నారని వ్యాఖ్యానించారు. విద్య, ఉపాధి రంగాలలో బీసీ పిల్లలకు ప్రోత్సాహం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.హాస్టల్ విద్యార్థినులకు ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లో మరిన్ని బీసీ హాస్టల్స్‌లో మెగా హెల్త్ క్యాంపులు నిర్వహిస్తామని తెలిపారు. చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్యలను ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని విద్యార్థినులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ డాక్టర్ గడ్డం భాస్కర్, వైస్ ప్రెసిడెంట్లు డాక్టర్ లక్ష్మి ప్రసాద్, డాక్టర్ టి. విజయలక్ష్మి, స్థానిక కార్పొరేటర్ జక్కుల రజిత, వెంకన్న, జాయింట్ సెక్రటరీలు ఎం.ఎన్. మూర్తి, కె. నాగరాజు, హాస్టల్ వార్డెన్ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.



# కమ్యూనిస్టు నాయకుడు అంజయ్య మృతి పట్ల నివాళులర్పించిన కావాటి యాదగిరి

**రఘునాథపల్లి, సెప్టెంబం7 ( ప్రజాజ్యోతి)ః** రఘునాథపల్లి మండలంలోని ఇబ్రహీంపురం గ్రామానికి చెందిన సిపిఐ పార్టీ నాయకుడు శివర్ల అంజయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న సిపిఐ పార్టీ జనగామ జిల్లా కార్యవర్గ



సభ్యుడు కావటి యాదగిరి ఇబ్రహీం పురం గ్రామానికి వెళ్లి అంజయ్య మృతుదేహానికి పార్టీ కండువా కప్పి పూలమాల వేసి ఘనంగా అయనకు నివాళులు అర్పించా రు.అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూ తిని తెలియజేశారు.ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ.కమ్యూనిస్ట్ గ్రామ పార్టీ నాయకుడు అంజయ్య మృతి సిపిఐ పార్టీకి తీరని లోటని అయన అన్నారు. పరామర్శించిన వారిలో సిపిఐ పార్టీ జనగామ జిల్లా కార్యవర్గ సభ్యుడు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి చొప్పరి సోమయ్య, చంద్రయ్య, మండల కమిటీ సభ్యులు పండుగ మల్లేశం, గ్రామ నాయకులు పులి మల్లేశం, వెంకన్న చింత సుధాకర్ ఇంత యాదగిరి,శీను,చివర్ల మల్లేష్, శీను, కుమార్, రామచందర్, తదితరులు ఉన్నారు.

# ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో లడ్డూ వేలం రికార్డు

## రూ.37,000కు లడ్డును దక్కించుకున్న మనోజ్ దంపతులు

**నెక్కొండ సెప్టెంబర్ 7 (ప్రజాజ్యోతి)ః**లడ్డూ వేలంలో సరికొత్త రికార్డు నమోదైంది. రూ. 37,000కు వేలం పాటలో గై.మనోజ్, స్వర్ణలత దంపతులు సొంతం చేసుకున్నారు. ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యం లో ఇప్పటి వరకు ఎన్నడూ లేనివిధంగా రికార్డు స్థాయిలో లడ్డూ వేలం వేయడం ఇదే తొలిసారి. మండలంలోని



పెద్దకొర్పోలు గ్రామంలో ఏర్పాటుచేసిన గణపతి నవరాత్రి ఉత్సవాలు శనివారం రాత్రి ముగిశాయి. అయితే స్థానిక ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుడి చేతిలో అడ్డూ వేలం పాటలో ఏకంగా రూ.37,000లకు పెద్దకొర్పోలు గ్రామానికి చెందిన గై. మనోజ్,స్వర్ణలత దంపతులు కైవసం చేసుకున్నారు. స్థానిక గ్రామంలోని ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు ఎన్నడూ లేనివిధంగా రికార్డు స్థాయిలో లడ్డూ వేలంపాట పాడటం సర్వత్రా చర్చనీయాంశమైంది. గతంలో కేవలం రూ.18 వేలు..20వేల వరకు వేలం పాట జరిగేది. కాని ఈసారి పాత రికార్డులను బ్రేక్ చేసి సరికొత్త రికార్డును సొంతం చేసుకుంది. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు గై.మనోజ్, ఎండి అన్వర్, రాజులపాటి మురళి, గంట రమేష్, గరిగే రాజు, పడాల రాజు, ఎండి మైనుద్దీన్, షరీఫ్, రాజులపాటి నవీన్, సంతోష్, నర్సింగోస్ కరుణాకర్, శ్రీకాంత్, రాజేష్, జమాండ్ల రాజు, మట్టె రాజు, భీష్మ, కృష్ణ,శివ, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష 16 వేల రూపాయలు పలికిన మహంకాళి యూత్ లడ్డు ధర

**వరంగల్‌సిటీ,సెప్టెంబర్7(ప్రజాజ్యోతి):** వరంగల్‌నగరంలోని రంగశాయిపేటలో గల మహంకాళి యూత్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. అందులో భాగంగా గణనాథుని చేతిలో తొమ్మిది రోజులు పూజలు అందుకున్న లడ్డు వేలం పాట వేయడం జరిగింది. వేలంలో లడ్డును రంగశాయిపేటకు చెందిన బలబద్ర



దయాకర్ దివిజ దంపతులు ఒక లక్ష 16 వేల రూపాయలకు గెలుచుకోవడం జరిగింది. పది రూపాయల బిల్లలతో గణనాధునికి తయారు చేసినటువంటి హారాన్ని కోన్ రెడ్డి నవీన్ రెడ్డి పదిహేను వేల రూపాయలకు వేలంపాటలో గెలుచుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో మహంకాళి యూత్ సభ్యులు కందగట్ల ప్రసాద్, కందగట్ల జీవన్, గీత కరుణాకర్ రెడ్డి బలబద్ర దయాకర్, చెట్టి ఈశ్వర్, అభిషేక్, రాజేష్ ఆవునూరి, రాము ఆవునూరి, చాపల మనోహర్, దువ్వ గణేష్, శంకేసి వంశీ, శంకేషి వేణు, గుండు వంశీ తదితరులు పాల్గొన్నారు.

# నా భార్యతో ప్రాణహాని ఉంది నన్ను కాపాడండి సారుకట్టుకున్న భర్త వేడుకలు



పర్వతగిరి, సెప్టెంబర్ 07 (ప్రజాజ్యోతి): రాష్ట్రంలో దేశంలో ఎన్నో అక్రమ సంబంధాల విషయంలో భర్తలను భార్యలు భార్యలను భర్తలు.. అక్రమ సంబంధాలు పెట్టుకున్న వారు వారి మధ్యలో ఉండే కుటుంబ సభ్యులను కడతేర్చడానికి ఎంతకైనా తెగించే విషయాలు మరియు చంపే సంచలన కథనాలు ప్రతిరోజు ఏదో ఒక మూల నుండి చూస్తూనే ఉన్నాయి.. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలో కూడా అదే కోవకు చెందిన విషయం వెలుగులోకి వచ్చింది... నా భార్యతో తనతో వివాహేతర సంబంధం పెట్టుకున్న వ్యక్తితో ప్రాణహాని ఉందని మీడియా ముందు బాధితుడు తన గోడును వెళ్ళబోసుకున్నాడు. వివరాల్లోకి వెళితే పర్వతగిరి మండలంలోని జగ్గు తండా కు చెందిన భానోత్ మహేష్ 15 సంవత్సరాల క్రితం మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం ముస్మి తండాకు కి చెందిన శాంత ను పెద్దల సమక్షంలో వివాహం చేసుకోగా ఇద్దరు మగ పిల్లల సంతానం కలిగింది మహేష్ వృత్తిరీత్యా ఆటో డ్రైవర్ వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. సజావుగా సాగే వీరి దాంపత్యంలో అదే తండాకు చెందిన దేవేందర్ అనే ఆటోడ్రైవర్ తో వివాహేతర సంబంధం ఏర్పరచుకొని గతంలో అనేకసార్లు పెద్దమనుషుల మధ్య పంచాయతీ నిర్వహించి జరిమానాలు కూడా పెద్ద మనుషులకు కట్టాదని మహేష్ ఆరోపిస్తున్నాడు. మహేష్ తల్లి రూప్లి,అతని కుమారుడు రాజేష్(14) శాంత మరియు దేవేందర్ తో ప్రాణహాని ఉందని ఇటీవల అందరూ వినాయక చవితి అన్నదానం సందర్భంగా అక్కడికి వెళితే ఒంటరిగా ఉన్న మహేష్ పై కొడవలితో చంపడానికి వెళ్ళాడని తెలుపుతున్నారు. సంబంధిత అధికారులు మరియు స్థానికులు చొరవ తీసుకొని వారి సమస్యకు పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

# గణపతి లడ్డును గెలుచుకున్న మైలారం గణేష్ దిలీప్ బ్రదర్స్

## హనుమాన్ యూత్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా గణపతి నిమజ్జనం

చెన్నారావుపేట సెప్టెంబర్7( ప్రజా జ్యోతి): చెన్నారావుపేట మండల కేంద్రంలోని చిన్నోడా గ్రామంలో హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి నిమజ్జనం సందర్భంగా గణపతి లడ్డును వేలం పాట వేయడం జరిగింది. ఈ వేలం పాటలో గత మూడు సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం గణపతి లడ్డును గెలుచుకుంటున్న మైలారం గణేష్ దిలీప్ బ్రదర్స్ లు ఈసారి కూడా గణపతి లడ్డును 32116/-వేల రూపాయలకు పాట పాడుకొని గెలుచుకోవడం జరిగింది. ఈ సంవత్సరం చెన్నారావుపేట గ్రామంలోనే హనుమాన్ యూత్ అసోసియేషన్ సభ్యుల గణపతి లడ్డు రికార్డు ధరగా గ్రామస్తులు తెలిపారు. అనంతరం హనుమాన్ యూత్



అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి నిమజ్జనం శోభయాత్ర ఘనంగా నిర్వహించారు.

# రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కు, గ్రామ ప్రజల సన్మానం

చెన్నారావుపేట సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి): చెన్నారావుపేట మండలం పాపయ్య పేట గ్రామంలో రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా,ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 5 న శిల్పకళా వేదిక,హైదరాబాద్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో అవార్డు అందుకున్న లింగాల ప్రవీణ్ కుమార్ సతీమణి సునీత ను శాలువతో సన్మానించి పూల గుచ్ఛాన్ని అందజేసి అభినందనలు తెలిపారు ,రాష్ట్ర స్థాయిలో అవార్డు పొందడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మొగిలి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి,కంచ ప్రభాకర్ పాపయ్య పేట గ్రామ పార్టీ అధ్యక్షులు, మహమ్మద్ అమిరుద్దీన్, మండల మైనారిటీ సెల్ ప్రెసిడెంట్, ఉప్పరి కొమురయ్య, మేడి సాయి, కన్నం కుమార్ కుండే భద్రయ్య,ఉప్పరి నరసింహ స్వామి, మొర్రి



వీరస్వామి, అన్న కొమురయ్య బహుత్ మహేందర్, అన్నబోయిన అనిల్ లింగాల సారంగం లింగాల రవీందర్ లింగాల సదయ్య, లింగాల శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ సంబంధానికి అడ్డుగా ఉందని భార్యను చంపాలని ప్లాన్, అడ్డుకున్న కన్న తండ్రిని హత్య చేసి పరారైన కొడుకు



వర్ధన్నపేట. సెప్టెంబర్ 8(ప్రజా జ్యోతి): వర్ధన్నపేట పట్టణ పరిధిలో ని గుబ్బేడి తండా కి చెందిన సపావత్ రాజా కొడుకు సురేష్ భార్య మౌనిక ముగ్గురు పిల్లలు ఉన్నప్పటికీ ఇంకొకరితో అక్రమ సంబంధం ఏర్పాటు చేసుకొని వారితోనే సహజీవనం కొనసాగిస్తున్నారు.ఎన్నో సార్లు పంచాయతీలు చేసినప్పటికీ మారని సురేష్ . భార్యను అడ్డుతొలగించుకుంటే ఇబ్బంది ఉండదని భావించి మద్యం సేవించిన సురేష్ రాత్రి వర్షం పడుతున్న సమయాన్ని అదనుగా చేసుకొని పథకం వేశాడు.సురేష్ ని గమనించిన తండ్రి రాజా వద్దు నీకు ముగ్గురు పిల్లలు వారి జీవితం ఆగం అవుతుందని వారించినా వినకుండా తండ్రి గుండె పై పిడిగుద్దులు గుద్దడంతో అక్కడికక్కడే మృతి చెందిన తండ్రి రాజా. కన్నతండ్రి ని హతమార్చడం తో నాకు నా పిల్లలకు రక్షణ కావాలని సురేష్ భార్య మౌనిక రోదిస్తూ వేడుకుంటుంది. హఠాత్తుగా ఈ పరిణామం చోటు చేసుకోవడంతో గుబ్బేడి తండాలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# జాతీయ మానవ హక్కుల మండల కమిటీ ఎన్నిక



చెన్నారావుపేట సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి): రాష్ట్ర అధ్యక్షులు మొగుళ్ళ భద్రయ్య ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘం రమేష్ ఆధ్వర్యంలో మండల కమిటీ ఎన్నుకోవడం జరిగింది.మండల అధ్యక్షులుగా మంద నరేష్ ఉపాధ్యక్షులుగా అలువల కళ్యాణి ,ప్రధాన కార్యదర్శి నూనె తిలక్ మండల అధికార ప్రతినిధి భూక్యా రాజు సోషల్ మీడియా ఇంచార్జీ మొర్రి .సంతోష్ కమిటీ సభ్యులుగా బాదావత్ చందర్‌కె శివ బాదావత్ సురేష్ లనుఎన్నుకోవడం జరిగింది.మండల అధ్యక్షులు మంద నరేష్ మాట్లాడుతూ నా మీద నమ్మకం తో నన్ను మండల అధ్యక్షుడు గా నియమించిన రాష్ట్ర కమిటీ,జిల్లా కమిటీ మరియు మండల కమిటీ సభ్యులకి ధన్యవాదాలు తెలుపుతు అలాగే సమాజం లో అవినీతి అక్రమాల కు తావు లేకుండా ప్రజా సమస్యల పై తన వంతు కృషి చేస్తానని తెలపడం జరిగింది.

# కాంగ్రెస్ నేత కుటుంబానికి అండగా పార్టీ నాయకులు



తరిగొప్పుల సెప్టెంబర్ 7 ప్రజాజ్యోతి: : తరిగొప్పుల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యాటెల్లి ఇస్సాకు అనారోగ్యం తో మృతి చెందడం జరిగింది మృతుని కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జనగాం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అర్జుల సుధాకర్ రెడ్డి తరిగొప్పుల మండల కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు చిలివేరు సంపత్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దామెర తామస్ ఖాత గాలయ్య దామెర ప్రసాద్ ఎర్రవెల్లి ప్రతాప్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దామెర మైఖేల్ ఎర్రవెల్లి బాలస్వామి గారు యూత్ కాంగ్రెస్ నాయకులు దామెర ఉదయ్ కిరణ్ మరియు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బ్రెయిన్ స్ట్రోక్ తో యువకుడి అకాల మరణం

భీమదేవరపల్లి సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి):బ్రెయిన్ స్ట్రోక్ తో యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది.హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన లక్కిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి బ్రెయిన్ స్ట్రోక్ తో ఆదివారం ఉదయం మరణించాడు. ఆయన మృతి పట్ల స్పందించిన కొత్తపల్లి రెడ్డి సంఘం అధ్యక్షుడు కొట్టే కృష్ణ రెడ్డి, ఉపాధ్యక్షుడు కొంగల రామ్ చంద్రారెడ్డి సంఘా సభ్యుల ఆధ్వర్యంలో రూ. 20,000 అందజేశారు. లక్కిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి బ్రెయిన్ స్ట్రోక్ ఉదయం మరణించడంతో మండల రెడ్డి సంఘంరెడ్డి అధ్యక్యుడు కోడకండ్ల సుదర్శన్ రెడ్డి, ఆయన బాల్య మిత్రులు గుండేటి శ్రీధర్, గుడికందుల భాస్కర్, వెంకట్, శ్రీనివాస్, శ్రీహరి తదితరులు కుటుంబ సభ్యులను వారు పరామర్శించారు.



# చిన్నారులే భవిష్యత్ నిర్మాతలు

**- మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్**



**హసన్‌పర్తి, సెప్టెంబర్-7(ప్రజాజ్యోతి):** చిట్టి చేతులు గొప్ప మార్పులో భాగమయ్యాయి. హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం మడిపెల్లికి చెందిన చిన్నారులు స్వయంగా తయారు చేసిన పర్యావరణ హిత మట్టి వినాయక విగ్రహాన్ని గణేష్ నవరాత్రుల్లో భాగంగా ప్రతిష్టించి అందరి ఆదరణ పొందారు. ఈ స్ఫూర్తిదాయక కార్యక్రమాన్ని మెచ్చిన ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ ఆదివారం వడ్డేపల్లిలో తన నివాసంలో ఆ చిన్నారులను పిలిపించి ప్రత్యేకంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారితో ముచ్చటించి, చిన్నారుల్లోని సామాజిక స్పృహను అభినందించారు. చిన్నారులకు బహుమతిగా జియోమెట్రీ బాక్స్‌లు, బిస్కెట్ ప్యాకెట్లు, చాక్లెట్లు అందజేశారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ,"పర్యావరణాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత. విద్యార్థి దశలోనే చిన్నారుల్లో సామాజిక బాధ్యత పట్ల అవగాహన పెంపొందించాలి" అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చిన్నారులు అక్షిత, వశిష్ట, అనుశ్వి, విశ్వాన్, ఆదిత్య, శ్రీహర్ష, కీర్తి, రోహిత్, సాయి శరణ్య, మనస్వి, భవ్యశ్రీ, శ్రీనిత్య, సాత్విక్, రుత్విక్, సాయిదీప్, సహస్రతో పాటు నాయకులు రఘు, ప్రవీణ్, నవీన్, రంజిత్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో వెనుక నేరేడుపల్లి గ్రామం



**శాయంపేట సెప్టెంబర్ 7 ప్రజా జ్యోతి :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మండలంలోని నేరేడుపల్లి గ్రామం అభివృద్ధిలో పూర్తిగా కుంటూ పడిందని బిఆర్ఎస్ జిల్లా నాయకుడు బేరుగు రాకేష్ తెలిపారు. గ్రామాలలో పారిశుద్ధ్యం పడకేసిందని, తట్టెడు మట్టి కూడా పోయలేని దుస్థితిలో పాలన ఉందని విమర్శించారు. గ్రామంలో ఒక్క రోడ్డు కూడా వేయలేదని పాత పనులకే శంకుస్థాపనలు చేసి భుజాలు తడుముకుంటున్నారని ఎద్దేవా చేశారు. అధికారులు సైతం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మార్పు కోసం ప్రజలు ఓట్లేస్తే మోసపోయారని అన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని లేకుంటే లోకల్ బాడి ఎన్నికల్లో గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యుగేందర్, రామ్, మల్లేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక చేయూత,



**శాయంపేట సెప్టెంబర్ 7 ప్రజా జ్యోతి :** శాయంపేట మండల కేంద్రంలోని 1999-2000 పదవ తరగతి బ్యాచ్ కి చెందిన తమ తోటి స్నేహితుడు బాసని చంద్రప్రకాష్ తల్లి బాసని అహల్య ఇటీవల అనారోగ్య తో మృతి చెందారు, విషయం తెలుసుకున్న తమ తోటి స్నేహితులు 11,000 వేల రూపాయలను ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కందగట్ల సంతోష్ మార్త సుమన్ నల్లెల ఈదే%శీ%దర్ పోలబోయిన రాజేందర్ మాదారపు సూర్యప్రకాష్ ఎండీ అంకుశావళి మార్త శ్రీను నాలికె బిక్షపతి మరియు బాసని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్ల పోస్టర్ ఆవిష్కరించిన ఎస్సై విటల్




**పరకాల సెప్టెంబర్ 7 ( ప్రజా జ్యోతి ) :** హైదరాబాదులో ఈనెల 19, 20,21 తేదీలలో నిర్వహించే ఫోటో ట్రేడ్ ఎక్స్పో ఫోటోలు పరకాల అవుట్డోర్, ఇండోర్ ఫోటోగ్రాఫర్ల ఆధ్వర్యంలో పరకాల అమరధామంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల ఎస్ఐ విటల్. హాజరై పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్స్ మాట్లాడుతూహైదరాబాదులోని హైటెక్స్ కన్వెన్షన్ హాల్లో మూడు రోజులపాటు నిర్వహించే అధునాతన టెక్నాలజీలతో ఫోటోలు మరియు వీడియోలు సంబంధించి ఎక్స్పో నిర్వహించనున్నారు. ఫోటోగ్రఫీ రంగం నిరంతరం అభివృద్ధి చెందుతూ కొత్త సాంకేతికలతో ముందుకు సాగుతుందని అన్నారు. ఫోటో ట్రేడ్ ఎక్స్పోలో ప్రత్యేక కేంద్రాలు లైటింగ్ పరికరాలు, ఎడిటింగ్ సాఫ్ట్వేర్లు,ప్రింటింగ్ టెక్నాలజీ ప్రదర్శనకు రానున్నాయి. ఫోటోగ్రాఫర్ల కోసం వర్క్ షాప్ లు సాంకేతిక స్టేషన్ లో ప్రత్యేక డెమోలు కూడా ఎక్స్పోలో ముఖ్య ఆకర్షణలుగా ఉంటాయని తెలిపారు . ఫోటో రంగం అభివృద్ధికి తోడ్పడేలా ప్రతి ఫోటోగ్రాఫర్ ఎక్స్పోలో తప్పనిసరిగా పాల్గొని లాభం చేకూరాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు అబ్బాడి రవీందర్ రెడ్డి మరియు ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి ఆకుల శ్రీధర్ పరకాల పట్టణ అధ్యక్షులు ఆర్ పి చందర్ పరకాల రూరల్ అధ్యక్షులు కనుకుంట్ల కృష్ణ ప్రధాన కార్యదర్శి బండారి గిరి ప్రసాద్, రమేష్,ఉపాధ్యక్షులు రాజు, సుధీర్ కోశాధికారి గూడెల్లి శివ కుమార్ మరియు సుధాకర్, నారాయణ, వెంకటేష్, ప్రభాకర్, సుమన్, రాజేందర్, సాయి, రాజు, చిరంజీవి. మొదలగు ఫోటోగ్రాఫర్ మిత్రులు పాల్గొన్నారు.

# మనసా దేవి దర్శనం సకల శుభాలకు సంకేతం

**రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా సంఘం అధ్యక్షులు హింగే భాస్కర్.**



**ఎల్కతుర్తి సెప్టెంబర్ 07 (ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామస్తులు రైతు రక్షణ సమితి హన్మకొండ,కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ మాట్లాడుతూ కశింపేట గ్రామం కరీంనగర్ జిల్లా లో మానసా దేవి ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకోవడం చాలా అదృష్టంగా భావిస్తున్నామని కోరిన కోరికలు తీర్చే అమ్మ మానసా దేవినీ దర్శించుకోవడం చాలా అరుదుగా జరుగుతుందని మా అదృష్టంగా భావించి అమ్మవారిని దర్శించి మొక్కులు చెల్లించుకుని తెలంగాణ రాష్ట్రంలోని రైతులంతా సుభిక్షంగా ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని జగజ్జనని ఆయన లోకమాతను ప్రార్థించామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో హింగే భాస్కర్ భాగ్యలక్ష్మి తిరుమల మల్లమ్మ పులింటి లావణ్య, కుర్ర చిన్న విజయ, భాగ్య మాధవి రాజేశ్వరి విజయ,మామునూరి ఉమా తదితరులు పాల్గొన్నారు.

# చంద్రగ్రహణంతో మూసివేసిన ఆలయాలు



**భీమదేవరపల్లి ,సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి):** : చంద్రగ్రహణంతో తెలంగాణలో ప్రసిద్ధి చెందిన మండలంలోని కొత్తకొండ వీరభద్రస్వామి దేవాలయం తో పాటు మండలంలోని ముల్కనూర్ తదితర గ్రామాలలో గల దేవాలయాలను ఆయా అర్చకులు ఆదివారంశ్రీ వీరభద్ర స్వామి సంయుక్త భద్రకాళి దేవాలయము, కొత్తకొండ చంద్రగ్రహణం సందర్భంగా మధ్యాహ్నం దేవాలయ ద్వారములు గ్రామము అయిపోయే వరకు తాత్కాలికంగా ద్వారబంధనం చేయడం జరిగినది తిరిగి నేడు సోమవారం ఉదయము ద్వారాలు తెరిచి దేవాలయ శుద్ధి చేసి సంప్రోక్షణనంతరము ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు యధావిధిగా దేవాలయంలో పూజలు నిర్వహించబడతాయని దేవాలయ కార్యనిర్వాహణాధికారి పి కిషన్ రావు తెలిపారు.